
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 04-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి మరో మైలురాయి

- హత్నూరలో తెరానిమ్ బయోలాజిక్స్ యూనిట్ ప్రారంభం
- హత్నూర మండలం బోరపట్లలో తెరానిమ్ బయోలాజిక్స్ యూనిట్ ప్రారంభం
- బయోఫార్మా రంగంలో తెలంగాణకు మరో కీలక ముందడుగు
- స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయి
- సంగారెడ్డిని బయోటెక్నాలజీ, ఔషధ రంగాల ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగు
- పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలపై సంస్థలకు మంత్రుల సూచనలు




**హత్నూర, క్రైమ్ మిర్రర్ జూన్ 03:**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోరపట్ల శివారులో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన తెరానిమ్ బయోలాజిక్స్ తయారీ యూనిట్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

# నర్సాబాయి కుంటకు మంచి రోజులు..!

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రభుత్వానికి సిఫారసు, స్వీయ పర్యవేక్షణలో అధికారుల బృందంతో పరిశీలన.
- మార్కండే యనగర్ ప్రజల అర్జికి స్పందించిన సిఎమ్ కార్యాలయం.
- సిఎమ్ఐ ఆదేశాలతో అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడానికి శ్రీకారం చుట్టిన అధికారులు.
- చుట్టూ ప్రహరీ నిర్మాణం, పార్క్ అభివృద్ధి తోపాటు జిమ్ ఏర్పాటు చేస్తానన్న జోనల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి.
- మీరు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఇవ్వండి నిర్వాహన బాధ్యత నాదే అన్న ప్రకాష్ గౌడ్.
- ప్రహరీ నిర్మించి, గేట్లు పెడితే పార్క్ పనులు ప్రారంభించడానికి సిద్ధమన్న బయో డైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ విష్ణు.

9లో

# హరీష్ రావు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

- వృద్ధాశ్రమంలో అన్నదానం -- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు
- శిరీష మెమోరియల్ ట్రస్టులో ఘనంగా అన్నదాన కార్యక్రమం
- అనాథాశ్రమ విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ
- కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు
- తెలంగాణ అభివృద్ధిలో హరీష్ రావు సేవలు విశేషం
- సుదీర్ఘ ప్రజాసేవ కొనసాగాలని ఆకాంక్ష
- పటాన్‌చెరు వ్యాప్తంగా ఘనంగా జన్మదిన వేడుకలు
- సామాజిక సేవతో హరీష్ రావు జన్మదినోత్సవం

2లో

# జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి మరో మైలురాయి




రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పారదర్శక విధానాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉండటంతో ప్రపంచ స్థాయి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. బయోటెక్నాలజీ, ఔషధ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే దేశంలో అగ్రగామిగా నిలిచిందని, తెరానిమ్ బయోలాజిక్స్ వంటి ఆధునిక సాంకేతికత కలిగిన సంస్థల రాకతో రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని అన్నారు. అలాగే ఈ సంస్థ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ అత్యాధునిక బయోలాజికల్ ఔషధాల తయారీలో ఈ యూనిట్ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ఇలాంటి సంస్థలు బలాన్ని చేకూరుస్తాయని అన్నారు. సంగారెడ్డి జిల్లా ఔషధ, బయోటెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని, పరిశ్రమల విస్తరణతో పాటు స్థానిక ప్రజల జీవనోపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని పేర్కొన్నారు. పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని సంస్థలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, సంస్థ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తు, విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలలు

**దేశంలోని అన్ని నగరాల కంటే హైదరాబాద్లోనే అధిక ఫీజులు వసూళ్లు**

**మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి..**

**ఎల్బీనగర్ జూన్ 3 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** హైదరాబాద్ ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ బీజేపీ కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలు మధ్యతరగతి కుటుంబాల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న అంశంపై మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి ఆధ్వర్యంలో మరియు రంగారెడ్డి జిల్లా బి జే వై ఎమ్ నాయకులు పొట్లపల్లి సాయిరాం గౌడ్, మన్సూరాబాద్ డివిజన్ బి జె వై ఎం అధ్యక్షులు పారంద సాయి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు భరించలేక తమ పిల్లలను ఇతర విద్యాసంస్థల్లో చేర్పించాలని నిర్ణయించుకున్న తల్లిదండ్రులు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్లు (టి సిలు) ఇవ్వాలని కోరినప్పటికీ, కొన్ని యాజమాన్యాలు వాటిని జారీ చేయకుండా అనవసరంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, దానిని వ్యాపారంగా మార్చి పెద్ద పెద్ద బ్రాండ్స్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.తల్లిదండ్రులపై అధిక భారం మోపడం సమంజసం కాదని మండిపడ్డారు. ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించడంతో పాటు, విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా టి సిలు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క ప్రైవేట్ పాఠశాలల్లో



యూనిఫామ్,బుక్స్ మరయు ఇతర స్కూలుకు సంబంధించిన మెటీరియల్స్ అని చెప్పి స్కూల్స్ లోనే ప్రతి విద్యార్థి దగ్గర నుండి వేలకు వేలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై ఎం ఈ ఓ, డి ఈ ఓ మరయు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇప్పటివరకు స్పందించడం లేదు, అదేవిధంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి మద్దతుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నగరంలో స్కూల్ బ్రాండ్ల పేరుతో ప్రతి సంవత్సరం అన్యువల్ డే లు చేస్తూ విద్యార్థుల నుండి 2000 నుండి 3000 వరకు వసూలు చేసి వారి స్కూల్ బ్రాండ్ ను పబ్లిసిటీ చేసేందుకు పిల్లల వద్ద నుండి డబ్బులు తీసుకునే నియమాలు ఎక్కడివని డిమాండ్ చేస్తూ, వీటిపై వెంబడే సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించాలని హెచ్చరించారు. అలాగే, నియోజకవర్గంలో ప్రతి విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలను పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసి మా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు..



# హరీష్ రావు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**పటాన్చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, శాసనసభ ఉపనేత తన్నీరు హరీష్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వి. ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో అమీన్పూర్లోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు ప్రజాసేవలను కొనియాడుతూ.. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శివానగర్ పరిధిలోని శిరీష మెమోరియల్ చారిటబుల్ ట్రస్టులో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరమేష్ యాదవ్ అమీన్పూర్లోని మహిమ మినిస్ట్రీస్ అనాథాశ్రమంలో విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి పంపిణీ చేసి, కేక్ కట్ చేసి హరీష్ రావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. అంతకుముందు కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అమీన్పూర్ మాజీ చైర్మన్ పాండురంగ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, జగదీశ్వర్, బిజిలిపురం రాజు, తలారి రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో హరీష్ రావు పాత్ర విశేషమని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.



## గుండె జబ్బు బాధితునికి 'ఆత్మీయ' ఆసరా



**రామకృష్ణాపూర్,జూన్ 3 (క్రైమ్ మిర్రర్):** గుండె సంబంధిత వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ పేద కార్మికుడికి ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. స్థానిక జ్యోతినగర్‌కు చెందిన పాండురాజు రాయమల్లు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతుండగా, వైద్య పరీక్షల్లో గుండెలో మూడు కవాటాలు మూసుకుపోయినట్లు నిర్ధారణ అయింది. వెంటనే శస్త్రచికిత్స చేయాల్సి ఉందని, ఇందుకు సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు సూచించారు.రోజువారీ కూలి పనులతో జీవనం సాగించే రాయమల్లు కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో చికిత్స ఖర్చులు భరించలేక సహాయం కోసం ఆత్మీయ చారిటబుల్ ట్రస్టును ఆశ్రయించింది.దీనిపై స్పందించిన ట్రస్ట్ సభ్యులు బాధితుడి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.అనంతరం ట్రస్ట్ తరఫున రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, రాయమల్లు ప్రాణాలను కాపాడేందుకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుంకరి మల్లేష్, సభ్యుడు సట్ల మహేందర్, పట్టణ రజక సంఘం అధ్యక్షుడు నడిగోట తిరుపతి,రఘు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ స్టాటర్ వైర్లు కొమ్ములకు చుట్టుకుని పాడి గేదె మృతి

**ఆత్మకూరు(ఎం),జూన్3/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామానికి చెందిన రైతు రొండ్ల సునీల్ రెడ్డి తండ్రి నర్సిరెడ్డి పాడి గేదె బుధవారం రోజు ఉదయం సుమారు 6:40 గంటలకు కట్టివేసిన తాడు తెంపుకునీ పక్కనే వున్నా పచ్చ గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ స్తంబానికి కట్టి వున్నా 3 ఫేస్ మోటార్ స్టాటర్ వైరు గేదె కొమ్ములకు తగిలి అక్కడికక్కడే గేదె మృతి చెందినది.మృతి చెందిన గేదె సుమారు 50,000 రూపాయల విలువ ఉంటుందని రైతు అంటున్నారు.ఘటన స్థలాన్ని పుల్లయిగూడెం జూనియర్ లైన్ మేన్(జెఎల్ఎం) భాస్కర్ పరిశీలించారు.ప్రభుత్వ ఆదుకోవాలని కోరుతున్న బాధితుడు.



## పాలడుగు గ్రామంలో రైతులు, ప్రజలు,అఖిలపక్ష నాయకుల సామూహిక ధర్నా

**కొనుగోలు కేంద్రంలోని వడ్లను కొనుగోలు చేయాలని ఎన్ హెచ్-930పీ పైన సామూహిక ధర్నా**



**ఆత్మకూరు(ఎం),జూన్3/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ఎన్‌హెచ్-930పీ జాతీయ రహదారిపై రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు,గ్రామ ప్రజలు,అఖిలపక్ష నాయకులు సామూహిక ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రైతులు ఎంతో కష్టపడి పండించిన వడ్లు కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే లారీలను అందుబాటులో ఉంచి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.అలాగే సంబంధిత అధికారులు మొండివైఖరిని వీడి,ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఆలస్యం కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని, అకాల వర్షాల వల్ల ధాన్యం దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు.రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు.మోత్కూరు సీఐ మరియు మోత్కూరు తహసీల్దార్ రైతుల సమస్యలను పరిశీలించి,సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు,ప్రజలు మరియు అఖిలపక్ష నాయకులు చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని విరమించడం జరిగింది.రైతుల వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి,లారీలను అందుబాటులో ఉంచి సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగింది.

## మోత్కూర్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గొలుకొండ నర్సయ్య



**ఆత్మకూరు(ఎం),జూన్3/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గొలుకొండ నర్సయ్యని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్,బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు,కౌన్సిలర్ సుల్తాన్ స్వామి,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య,రాంపాక నాగయ్య, జిల్లా నాయకులు దాసరి తిరుమలేష్,మలిపెద్ది మల్లారెడ్డి, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, చేతరాశి వెంకన్న,పోన్నె బోయిన మచ్చగిరి,దాసరి ఎలందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయక సభ్యులకు 31 రకాల ఉచిత వైద్య పరీక్షలు

**నేటి నుంచి ఐదు మండలాల్లో నిర్వహణ**

**డెమో కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎంహెచ్ఓ డాక్టర్ అనిత**




**మంచిర్యాల జూన్ 3 (క్రైమ్ మిర్రర్):** 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు గురువారం నుంచి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎన్. అనిత తెలిపారు. హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం ఇందుకు సంబంధించిన అవగాహన శిక్షణ, డెమో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ తొలిదశలో హాజీపూర్, మందమర్రి, కాసిపేట, దండేపల్లి, జైపూర్ మండలాల్లోని పొదుపు సంఘాల మహిళలకు ఈ పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఒక్కో సభ్యురాలికి 31 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గ్రామ సంఘాల ద్వారా రోజుకు 50 మంది మహిళల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. పరీక్షల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు బాధితులకు అవసరమైన మందులు పంపిణీ చేసి, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మహిళలందరికీ సమయానికి పరీక్షలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలో సాగుతున్న 'స్టాప్ డయేరియా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాల్లో 'ఓఆర్ఎస్-జింక్' కార్నర్లను ఏర్పాటు చేసుకోవాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. అనంతరం హాజీపూర్ పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ తిరుపతి, డీపీఓ ప్రశాంతి, డీపీహెచ్ఎన్ ఆర్.ఎస్.పద్మ, మార్తా, రఘుపతి, డీఆర్‌డీపీ వెలుగు ఏపీఎం వెంకటేష్, డీడీఎం భాగ్య, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కే ఆర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బండ్రు శోభారాణి



**ఆత్మకూరు(ఎం),జూన్3/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ బుధవారం రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన టిజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్



**ఆత్మకూరు(ఎం),జూన్/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకన్న కలిసినారు. ఈ సందర్భంగా విలేకరుల యొక్క అక్రిడేషన్ కార్డులకి సంబంధించి మరియు విలేకరుల సమస్యలను విన్నవించడం జరిగిందని శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారని వెంకన్న అన్నారు.

## చౌటుప్పల్ లో ఘనంగా టి.హరీష్ రావు జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్,జూన్ 03,క్రైమ్ మిర్రర్ :** బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ ఆఫీసులో మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన జీవితంలో ఇంకా ప్రజాసేవలో ఉన్నత పదవులు చేపట్టి తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మల్లేష్ గౌడ్,బార్ కౌన్సిల్ అధ్యక్షులు తాడూరు పరమేష్, సతీష్, తూర్పునూర్ మల్లేష్ గౌడ్, కానుగు శివ, బండ్ల శ్రీకాంత్,అమీర్, మున్నా,సంగిశెట్టి శివ,అతు ఈశ్వర్,విజయ్, గంగాదేవి రమేష్, గంగాదేవి శివ, చీమకండ్ల కృష్ణయ్య, నరేంద్ర,సాగర్, రమణ గోవి రఘు, పిల్లలమర్రి సాయి, గుండెబోయిన వెంకటేశం, కోయిలగూడెం వెంకటేశం, ముసిర్, ఒమేర్,కళ్లెట్లనాగరాజు, రెడ్డగోని మల్లేశం,ఊదరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల హామీలు అమలు చేయాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములుకు హెచ్ఎంఎస్ వినతి



**మంచిర్యాల, జూన్ 3 (క్రైమ్ మిర్రర్):** ఆటో డ్రైవర్లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి,వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) అనుబంధ హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇంటి స్థలాల కేటాయింపు, ఆటో నగర్‌ల నిర్మాణం వంటి హామీలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా వాటి అమలుపై చర్యలు కనిపించడం లేదని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలుతో ఆటోలకు గిరాకీ తగ్గి డ్రైవర్ల ఆదాయం పడిపోయిందన్నారు. పెరుగుతున్న ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ వ్యయాలు, బ్యాంకు రుణాల భారం కారణంగా ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు వార్షిక ఆర్థిక సాయం, ప్రత్యేక సంక్షేమ బోర్డు, ఇంటి స్థలాలు, ఆటో నగర్‌లు, గుర్తింపు కార్డులు, ప్రమాద, ఆరోగ్య బీమా సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే ఆటో కార్మికుల పిల్లలకు విద్యా సహాయం, ఆటో స్టాండ్ల వద్ద మౌలిక వసతులు, వృద్ధాప్య పింఛన్, తక్కువ వడ్డీ రుణాలు అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి తగురం శ్రీనివాస్, జిల్లా నాయకుడు కర్ణకంటి రవీందర్, సీనియర్ నాయకుడు కలవాల అంజన్న, పల్లపు శ్రీనివాస్, చల్లా సురేష్, అనంతుల మహేష్, రాజుగారి మహేష్, తాజ్ బాబా, సంతు, స్టాలిన్, మహేందర్, సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం అమలు సాధనకై బహుజన ప్రజా శక్తి కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రకు సంపూర్ణ మద్దతు - బహుజన ప్రజా సంఘాల సమితి

- ఈనెల 10న ఇందిరాపార్క్ వద్ద సభకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు తరలిరావాలని పిలుపు
- విద్యా హక్కు చట్టం ప్రతిఒక్కరి హక్కు




**హైదర్ గూడ, జూన్ 03(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ హైదర్ గూడ లోని ఎన్ఎస్ఎస్ ప్రెస్ క్లబ్ లో బుధవారం బహుజన ప్రజా సంఘాలు జిల్లా వెంకటేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విలేకరుల సమావేశంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి 79 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో అక్షరాస్యత 70% , మహిళల అక్షరాస్యత 55% దాటితే ఉద్యోగ ఉపాది కల్పనాలో మన రాష్ట్రం చాలా వెనుక బాటులో ఉంది సామాజిక అవమానాలు, ఆర్థిక అసమానతలలో మన రాష్ట్రం చాలా ముందు ఉంది, విద్య లేక రాష్ట్రంలో దేశంలో పురోగతి లేక జపాన్, ఇజ్రాయెల్ లాంటి దేశాలతో శాస్త్ర సాంకేతిక డిఫెన్స్ రంగాలలో పోటి పడలేక పోతున్నాం. చిన్న చిన్న దేశాలు ఎగుమతుల్లో టాప్ ఉంటే అత్యధిక మ్యాన్ పవర్ ఉన్న మన దేశం దిగుమతుల్లో టాప్ 70% దిగుమతులె దీనికి కారణం విద్యకు అధిక జనాభాను దూరం చేయడమే, ప్రైవేటు విద్యను పోత్సయిస్తు ప్రభుత్వ విధ్యను నిర్లక్ష్యం చేస్తున్నారు. కార్పోరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్య లేదు. అధిక ఫీజులు చెల్లించలేని చాలా మంది పేద వర్గాలు విధ్యాకు దురమైతు ప్రభుత్వం ఉపాది ఉద్యోగ అవకాశాలు చూపని ప్రభుత్వ విద్యవల్ల నిత్యం యువత దినసరి కూలీలుగా క్రిమినల్స్ గా మారుతు జీవితాలు అర్ధాంతరంగా ముగించుకుంటున్నారు .కుల మత కూబిలో నెట్టపడుతు సంకుచిత మనస్థత్వంతో ఐక్యం కాలేక అన్నిరంగాల్లో వెనక బాటుకు గురైతున్నారు. మాదిగల రిజర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాట్లాడుతూ బడుల కంటే ఎక్కువ గుడులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే వీటన్నిటికి మూలం విద్య కాబట్టి తక్షణమే విద్యాహక్కూ చట్టం అమలు చేయండి. బడ్జెట్లో 25% నిధులు కెటాయించండి. 25 శాతం ప్రైవేట్ విద్యావ్యవస్థలో ఫ్రీ అడ్మీషన్లు ఇప్పించండి, అధిక ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. ఉద్యోగ ఉపాది కల్పించే అన్ని పోటి పరిక్షల కోర్సులకు ఉచిత కోచింగ్ ఇవ్వాలి. ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కాలేజీల సంఖ్యను పెంచాలి. ప్రతి ముండల కేంద్రంలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో నాగర్ కర్నూల్ జిల్లా వంగూరి మండలం కొండారెడ్డి పల్లి నుంచి విద్యా హక్కు చట్ట సాధనకై హైదరాబాదు ఇందిరా పార్కు వరకు బహుజన ప్రజా శక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అధ్వర్యంలో జరుగుతున్నా పాదయాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం .పై డిమాండ్లు నెరవేరకుంటే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చారిస్తున్నాం. విలేకరుల సమావేశానికి లాయర్ మల్లన్న,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పొలాస సాయికుమార్, జిల్లా నాయకులు కొత్ర సంపత్,కోలిపాక ప్రశాంత్,కాప్ర మండల అధ్యక్షులు పొలాస కిరణ్ కుమార్, అంబేద్కర్ నగర్ రాజ్ కుమార్ గౌడ్, శివరాత్రి భాస్కర్ వడ్డెర,పెంట సంతోష్ పద్మశాలి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య..**

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు.బుధవారం మండలంలోని కమలాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలి పనులకు వచ్చిన గ్రామ ప్రజలతో మాట్లాడి పలు సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.వేసవికాలం దృష్టిలో పెట్టుకొని అందరూ కూడా పలు జాగ్రత్తలు తీసుకొని చల్లగా ఉన్న సమయంలో ఉపాధి హామీ పథకం వినియోగించుకోవాలని సూచించి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనిని వినియోగించుకోవడం వలన 40 శాతం ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సిసి రోడ్ల మంజూరు కూడా జరుగుతుందని తెలియజేశారు.ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న కొందరికి సంక్షేమ పథకాలు అందడం లేదని విషయం దృష్టికి వచ్చిందని పథకాలు అందని వారు అర్హత కలిగి లబ్ది పొందని వారు ఆయా శాఖల కార్యాలయంలో మరొకసారి దరఖాస్తు చేసుకోవాలని



తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించే విధంగా అధికారులకు సూచిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, ఆత్మ డైరెక్టర్ ఇనుగాల కవిత,మండల మహిళా ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రాంబాబు,తోట అశోక్, కోల శివ, అబ్బాస్ రాజు, ఎండి మహిముద్, సదానందం, గ్రామ మహిళా ప్రధాన కార్యదర్శి వడ్లకొండ భాను, మహిళా నాయకురాలు, గోమాస పద్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం..!!

- గ్రామ, వార్డు సభల విజయవంత నిర్వహణకు కలెక్టర్ ఆదేశాలు
- ఓటరు సవరణ, పారిశుధ్యం, రైతు సంక్షేమంపై ప్రత్యేక అవగాహన
- ప్రకృతి విపత్తులు, రహదారి భద్రతపై ప్రత్యేక కార్యాచరణ
- రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, గ్రామసభలు మరియు వార్డు సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి కుటుంబం మొక్కలు నాటేలా ప్రోత్సహించాలని, రహదారుల వెంట పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో మురుగుకాల్వల శుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరు రోడ్లపైకి వెళ్లకుండా కమ్యూనిటీ, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. గ్రామసభల్లో మహిళల రక్షణ, బాల్య వివాహాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, రహదారి భద్రతపై 'అరైవ్ అలైవ్' కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుధ్యం, మురుగుకాల్వల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవడంతో పాటు ప్రకృతి విపత్తుల సమయంలో స్పందించే రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పంట అవశేషాలను కాల్చరాదని, వాటిని కలియదున్నడం ద్వారా భూమి సారవంతం అవుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభల్లో పోలీసు అధికారులు తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, పిడుగుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జూన్ 10న జరిగే గ్రామసభల్లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహించాలని, రహదారి భద్రతకు అవసరమైన సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే జూన్ 12న నిర్వహించే డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు సీజన్‌కు తగినంత విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీపీవో శ్రీలత, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, డీఆర్‌డీఓ బాలకృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు పాల్గొన్నారు.







# సాంస్కృతిక సారధి కళాకారుల బృందాన్ని సన్మానించిన

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు**

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సాంస్కృతిక సారధి కళాకారుల బృందం బేటి పడావో బేటి బచావో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం బోయపల్లి రంగన్న, పాశం రాము, యాట సంధ్య, బోనాల నరేందర్, గుండెల లింగస్వామి, లావణ్య, సిద్దు కళాకారులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు సన్మానించారు. ఈ సందర్భంగా రాచకొండ రమేష్ బాబు మాట్లాడుతూ కలకల కోసం కాదు, కల ప్రజల కోసం కళాకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రజలకు వారి యొక్క కల నైపుణ్యాన్ని ప్రదర్శిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలువేరు అంజయ్య, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, బానోతు కిరణ్ నాయక్, వడ్డేపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన నాయకులు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన సందర్భంగా వారి నివాసంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హరీష్ రావు నిరంతర ప్రజాసేవ, అంకితభావం, పరిపాలనా దక్షత తెలంగాణ అభివృద్ధికి చేసిన విశేష కృషిని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా హరీష్ రావు ఎంతో మంది యువ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆయు ఆరోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ మాజీ వైసిపి ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మంగళపల్లి నరసింహా హెచ్ఆర్ మహేష్ నాయకులు తదితరులు ఉన్నారు.



# 18 ఏళ్ళుగా ఇంటి స్థలం కోసం గ్రేటర్ జర్నలిస్టుల ఎదురుచూపు

- అక్రెడిటేషన్ తో సంబంధం లేకుండా ఇళ్ళస్థలాలు ఇవ్వండి
- మద్దతు ప్రకటించిన కోదండరాం
- ముఖ్యమంత్రికి జీహెచ్ జే సొసైటీ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి




**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** సుప్రీం కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్ ప్రకారం అన్ని కేటగిరీల్లోని జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జర్నలిస్టులందరికి వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా.. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం లేదా సభ్యులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. అక్రెడిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలని, జర్నలిస్టుల్లో వివక్ష చూపొద్దని సమావేశం కోరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న అన్ని కేటగిరీల జర్నలిస్టులకు 200 చ. గ స్థలాన్ని ఫ్యూచర్ సిటీలో కేటాయించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం తీసుకున్న 1350 మంది గ్రేటర్ జర్నలిస్టులు 18 ఏళ్ళుగా ఇంటి స్థలం కోసం ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని, కనీసం ఈ ప్రభుత్వం అయినా ఇళ్ళ స్థలాలిచ్చి ఆదుకోవాలని కోరారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని, ఇప్పటికే ఎంతోమంది జర్నలిస్టులు స్థలం పొందకుండానే చనిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని, మొన్న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ఎటువంటి నిర్ణయం లేదని, నిన్న జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ళస్థలాల మాటే లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును పక్కన పెట్టి ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. సొసైటీ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాల్సి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అనివార్యకారణాల వల్ల హాజరుకాలేకపోయారు. దీంతో ఆయన ఫోన్ ద్వారా తన సందేశాన్ని సమావేశానికి వినిపించారు. గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి తన మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రితో మాట్లాడి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేవిధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సమావేశానికి రావాల్సిన రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కూడా అత్యవసర పని వల్ల రాలేకపోయారు. ఆయన కూడా సొసైటీ సమావేశానికి మద్దతు తెలియజేశారు. అంతకు ముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నైశదం సత్యనారాయణ మూర్తి, తెలంగాణ జనసమితి గ్రేటర్ బీసీ సెల్ అధ్యక్షుడు జశ్వంత్, సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్-16 నాదర్గుల్ డివిజన్-57 అల్మాస్‌గూడ వినాయక హిల్స్ కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న డ్రైనేజీ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభించనుంది. కాలనీలో స్థానిక డ్రైనేజీ సమస్యలను డిఈ అభినవ్ స్వయంగా పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించి వేను వెంటనే డ్రైనేజీ మరమ్మతు పనులు ప్రారంభిస్తామని కాలనీవాసులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ?ఈ పరిశీలన కార్యక్రమంలో ఏఐసిసి విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, అనిల్, పాల్గొన్నారు. కాలనీ సమస్యలపై సానుకూలంగా స్పందించి, వెంటనే పనులు పనులు ప్రారంభిస్తామని బరోసా ఇచ్చిన అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు శిక్ష పడుతుందనీ నమ్ముతున్నాం

**సిట్ విచారణ అనంతరం బడంగ్ పేట్ మాజీ మేయర్ పారిజాత**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి సిట్(ప్రత్యేక దర్యాప్తు బృందం) విచారణలో 30 నిమిషాల పాటు నా స్టేట్మెంట్, నా భర్త స్టేట్మెంట్ ను సిట్ అధికారులు రికార్డ్ చేశారని తెలిపిన బడంగ్పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. 2022 ఏడాది ఎన్నికల సమయంలో మా ఇద్దరి ఫోన్లు ట్యాపింగ్ కి గురైనట్లు అధికారులు చెప్పారు. అధికారులు చెప్పేవరకు మా ఫోన్లు ట్యాపింగ్ కు గురైందని విషయం మాకు తెలియలేదని, భార్యాభర్తలిద్దరి ఫోన్లు ట్యాప్ చేయడం దురదృష్టకరం, నిరంతరం ప్రజా సేవలో మమేకమై ఉండడంతో మా ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు గుర్తించలేకపోయామని, గత ప్రభుత్వంలో మహిళా నేత, మాజీ మంత్రి మాపై ఇంత కక్షతో వారికి నియోజకవర్గంలో మేము పోటీగా ఉంటామని, దగ్గరుండి ఫోన్ ట్యాపింగ్ చేశారనే అనుమానం ఉందని, ఎన్నికల సమయంలో మా కదలికలపై నిరంతరం నిఘా పెట్టారు, కానీ అది ట్యాపింగ్ చేసి అనే విషయం ఇప్పుడు గుర్తించామని, మేము చేసే కార్యక్రమాలకు అడుగడుగున అడ్డు పడేవారని, మా వ్యూహాలను ముందే పసిగట్టి ఎవరెవరు మాతో కలిసి పని చేయాలనుకుంటున్నారు వారికి బెదిరింపులు గురి చేసేవారని, మహేశ్వరం నియోజకవర్గంలో మమ్ముల్ని ఎదగకుండా అడ్డుకోవడానికి ఈ విధమైన చర్యలు చేపడతారని గుర్తించలేకపోయమని, ప్రజాక్షేత్రంలో దొంగ దారిన కాకుండా ప్రజాసేవలలో పోటీ పడి తేల్చుకోవాలి కానీ ఈ విధంగా కాదని, సిట్ పై పూర్తి నమ్మకం ఉందని, రేవంతన్న ప్రభుత్వం తప్పకుండా మాకు న్యాయం చేస్తారని నమ్మకం ఉంది, ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలైన నిందితులకు త్వరలోనే శిక్ష పడుతుందనీ నమ్ముతున్నామని తెలిపారు.



# 'స్వచ్ఛ గ్రామం--సురక్షిత జలవాయు'కు శ్రీకారం

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ శర్మ
- ప్రతి గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు
- ప్లాస్టిక్ రహిత గ్రామాలే లక్ష్యం : జిల్లా కలెక్టర్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛ గ్రామం -- సురక్షిత జలవాయు' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డితో కలిసి డీఆర్డీఏ రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జూన్ 1 నుంచి జూన్ 5 వరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో చేపడుతున్న రోజువారీ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అమలులోకి వచ్చిన 2026 నూతన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నూతన నిబంధనల ప్రకారం వ్యర్థాలను నాలుగు విభాగాలుగా విభజించి నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాలు, మెడికల్ వ్యర్థాలు, ప్రత్యేక వ్యర్థాలుగా వేరు చేసి పర్యావరణానికి అనుకూలమైన పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా గ్రామాలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్రత్యామ్నాయ పర్యావరణ హిత వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం కోసం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛమైన గ్రామాలు మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్డీఓ బాలకృష్ణ, డీపీవో శ్రీలత, జిల్లా స్వచ్ఛ్ భారత్ మిషన్ కన్సల్టెంట్ వెంకటేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు విస్తరణ బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** అమీన్‌పూర్‌లో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కూల్చివేత మార్కింగ్ చేసిన ఇళ్లను మినహాయించి, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ప్రతినిధులు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరారు. బుధవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రోడ్డు విస్తరణ వల్ల ఇళ్లు దెబ్బతినకుండా ఉండేందుకు, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఫ్లైఓవర్ నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు. ఈ అంశంపై వారం రోజుల్లోనే నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సంయుక్త సమావేశం నిర్వహించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు. బాధిత ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని, పేద ప్రజలకు గరిష్ట న్యాయం జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సానుకూల స్పందనపై అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి, రఘువంశీ, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, రాము, భరద్వాజ్, మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ పనులు చేపట్టాలి: సంధ్యారాణి

**రామకృష్ణాపూర్, జూన్ 3 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌చౌక్ ప్రాంతంలో పట్టణాభివృద్ధి నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనుల స్థలాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. డ్రైనేజీ నిర్మాణ పనుల కారణంగా స్థానిక ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులు ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కూతురు ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ రామిడి ఉమాదేవి, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, మున్సిపల్ అధికారులు అవినాష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట డివిజన్ లో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ముఖ్య అతిథిగా, తిరుపతి రెడ్డి , నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలలో పాల్గొనడం జరిగింది. కేక్ కటింగ్ తో పాటు గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చిన్నారులకు స్కూల్ బ్యాగ్ లో పంపిణీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్, కొమండ్ల శ్రీనివాస్ రెడ్డి, నవతారెడ్డి, మమత, వాలా హరీష్ రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రవికుమార్, నరేందర్ యాదవ్, కార్తీక్ రాయల, శేఖర్ గౌడ్ వేణుగోపాల్, గోపరాజు శ్రీనివాస్ రావు, అనిల్ రెడ్డి, శివరాజ్, అల్లావుద్దీన్, జనార్దన్ గౌడ్, శ్రీకాంత్ శ్రీకాంత్ పర్నాంది, సంతోష్ రెడ్డి, బిక్షపతి, సంతోష్ రాజు, బాబు మియా, సలీం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మంత్రి హరీశ రావు జన్మదిన వేడుకలు

**హత్నూర మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ చౌరస్తాలో సంబరాలు**

**హత్నూర, క్రైమ్ మిర్రర్ జూన్ 4:**



మాజీ మంత్రి హరీశ్ రావు జన్మదిన వేడుకలను బుధవారం హత్నూర మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి హరీశ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ.. హరీశ్ రావు ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే నాయకుడని కొనియాడారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారానికి అదే స్థాయిలో కృషి చేస్తూ ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాగే, ఆయన అంకితభావం, సమర్థవంతమైన నాయకత్వాన్ని కొనియాడుతూ, కేసీఆర్ సైతం పలుమార్లు హరీశ్ రావు పనితీరును ప్రశంసించారని గుర్తు చేశారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించి, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామచంద్రారెడ్డి, శివశంకర్ రావు, నరసింహారెడ్డి, వావిలాల నర్సింలు, అంబటి అర్జున్, కృష్ణ, ఆగమయ్య, మల్లేష్, మచ్చ నరేందర్, మాణిక్యరెడ్డి, మధు, కిషోర్, శేఖర్, అజ్జు, శంకర్, సురేందర్ రెడ్డి, రాజు తదితరులతో పాటు మాజీ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి నారాయణ్ అమిత్ ఐఏఎస్.

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ బుధవారం మియాపూర్ సర్కిల్ పరిధిలోని పెద్ద కుడి చెరువు, పటేల్ చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జాతీయ రహదారి వెంబడి, మియాపూర్ సర్కిల్‌లోని వివిధ కాలనీలలో వర్షపు నీరు నిలిచిపోతున్న ప్రాంతాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, డ్రైనేజీ మెరుగుదల పనులను వేగవంతం చేయాలని, నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. చెరువుల అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వెంట ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో రెండవ రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు.

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో రెండవ రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు సందర్భంగా బుధవారం సృజన జాతీయ కల్చర్ మరియు లిటరరీ ఆర్గనైజషన్ చైర్మన్ శ్రీమతి అంజనా చౌదరి అర్ధనారీశ్వరం కుమారి శ్రీ నర్తన , శ్రీ పల్లవి బృందం లావని నృత్యం, శ్రీ వేదాంత బృందం కర్మ నృత్యం, లంబాడా నృత్యం కుమారి నిధి బృందం, శ్రీమతి శ్రీ సంధ్య రాణి పవన్ బృందం పేరిణి లాస్యం, శైల నృత్యం శ్రీ తెక్రం బృందం, సింహనందిని నృత్యం శ్రీ రిత్విక్ వెంకట్ � కుమారి ఛార్మి వెంకట్ లు ప్రదర్శించి మెప్పించారు, శ్రీమతి అంజనా చౌదరి కళాకారులందరిని సత్కరించారు.



# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

- సింధూ-ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రపురంలో కార్యక్రమాలు
- భారీగా పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, శాసనసభ ఉపనేత తన్నీరు హరీష్ రావు జన్మదినోత్సవ వేడుకలను వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హరీష్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా, మాజీ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో హరీష్ రావు గారు కీలక పాత్ర పోషించారని నాయకులు కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న హరీష్ రావు గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలపై అధికారులతో కలిసి పర్యటించిన ఆదర్శ్ రెడ్డ

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించేందుకు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఈరోజు పర్యటించారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం మెయిన్ రోడ్, ఫెన్సింగ్ ఏరియా, బొంబాయి కాలనీ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. అలాగే భారతి నగర్ డివిజన్‌కు కొత్త గల్ఫర్ మెషీన్‌ను కేటాయించినట్లు వెల్లడించారు. అనంతరం ఎల్ఐజీ కాలనీలో నీరు, డ్రైనేజీ కలిసిపోతున్న సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆదర్శ్ రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జీఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం శివ, నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల కుటుంబాలకు పూర్తి స్థాయి సామాజిక ఆర్థిక భద్రత కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షులు విరాహాత్ అలి
- ఘనంగా టియుడబ్ల్యుజే - ఐజేయు నల్లగొండ జిల్లా మహాసభలు
- పెద్ద సంఖ్యలో తరలివెళ్లిన మునుగోడు జర్నలిస్టులు
- జర్నలిస్టుల కోసం అంకిత భావంతో పనిచేస్తుంది
- టి యు డబ్ల్యు జే (ఐ జే యు)
- ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులు అందజేయాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్, జూన్ 3:** నకిరేకల్ మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజీ - ×జీఖ) నల్లగొండ జిల్లా మహాసభలకు నల్లగొండ జిల్లాలోని వివిధ మండలాల నుండి మునుగోడు మండలం నుండి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరాహాత్ అలి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం కోసం తెలంగాణ యూనియన్ అప్ వర్కింగ్ జర్నలిస్టులు యూనియన్ నిరంతరం అంకితభావంతో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు.

**జర్నలిస్టుల ముఖ్య డిమాండ్లు:**

ఈ మహాసభల వేదికగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యా, వైద్య భద్రత: జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా, వైద్య రంగాలలో ప్రత్యేక భద్రత కల్పించాలి. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా



అక్రిడిటేషన్ కార్డులు అందజేయాలి. జర్నలిస్టులందరికీ ఉచిత బస్సు ప్రయాణ (ఫ్రీ బస్) సౌకర్యం కల్పించాలి. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల కుటుంబాలకు పూర్తిస్థాయి సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలి. జర్నలిస్టుల హక్కుల కోసం జరిగిన ఈ మహాసభల్లో నల్లగొండ జిల్లా నలుమూల నుంచి, మునుగోడు మండలానికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ ముడుపు శ్యామ్ సుందర్ రెడ్డి, జాజుల స్వామి గౌడ్, కుంభం ఇంద్రసేనారెడ్డి, మార్నేని ప్రభాకర్, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, నెల్లికంటి శంకర్, మరియు డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరు పరమేష్
- మాజీ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్

**చౌటుప్పల్, జూన్ 3, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టే విధంగా తెలంగాణ "మీ అయ్యా జాగీరా" అంటూ మాట్లాడిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వెంటనే తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కోట్లాది మంది ప్రజల త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న స్వప్నమని పేర్కొన్నారు. అలాంటి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు సంయమనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సమంజసం కాదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గౌరవాన్ని కించపరిచే ఏ వ్యాఖ్యనైనా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ



ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను భవిష్యత్తులో పునరావృతం చేయవద్దని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పిట్టల బిక్షమయ్య ,జాయింట్ సెక్రెటరీ మక్తాల నరసింహ గౌడ్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ దేశ బోయిన శ్రీశైలం యాదవ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఎండి కయుంపాషా, మాజీ లైబ్రరీ కార్యదర్శి శేఖర్, న్యాయవాదులు బడుగు శ్రీకాంత్, చామట్ల జంగయ్య , గర్దాసు రాఘవేందర్, కట్టెల లింగస్వామి, సిలువేరు మల్లికార్జున్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో ప్రత్యేక వార్డు సభలు

**రామకృష్ణాపూర్, జూన్ 3 (క్రైమ్ మిర్రర్):** ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి పురపాలక సంఘ పరిధిలో ప్రత్యేక వార్డు సభలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం లక్ష్యంగా జూన్ 4, 6, 8, 10 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి ఈ సభలు నిర్వహించనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 4న వార్డులు 1, 2, 3, 5, 9, 15, జూన్ 6న వార్డులు 4, 6, 10, 11, 13, 22, జూన్ 8న వార్డులు 7,



12, 14, 17, 19, జూన్ 10న వార్డులు 8, 16, 18, 20, 21 పరిధిలోని ప్రాంతాల్లో సభలు జరగనున్నాయని తెలిపారు. ఆయా వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందడంతో పాటు స్థానిక సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.



# టైగర్స్ కుంగ్-ఫు కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ విజయవంతం

**విద్యార్థులకు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఎంతో అవసరం- ఎస్సై వెంకట్ రెడ్డి**

**ఎల్బీనగర్ జూన్ 3 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లోని బచ్‌పన్ స్కూల్ గ్రౌండ్‌లో టైగర్స్ కుంగ్-ఫు ౘ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు. అకాడమీ రంగారెడ్డి జిల్లా ఆర్గనైజర్ మునుకుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 70మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్‌నగర్ ఎస్సై వెంకట్ రెడ్డి, స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. బెల్ట్ గ్రేడింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి చేతుల మీదుగా బెల్టులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయగా, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలకు చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కూడా ఎంతో అవసరమని తెలిపారు. కుంగ్-ఫు సాధన ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు, బాలురకు ఆత్మరక్షణ నైపుణ్యాలు అవసరమని, మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఎలాంటి పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా మాస్టర్ మునుకుంట్ల శివ గౌడ్, బ్లాక్ బిల్డర్స్ క్రాంతి, కార్తికేయ జేతిను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆసిఫ్ అలీ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా నూతనంగా ఎంపికైన రాజయ్య ని హైదరాబాదులోని ఎర్రం మజిల్ లో గల ఫైనాన్స్ కమిషన్ కార్యాలయంలో ఫైనాన్స్ కమిషన్ నెంబర్ ఆసిఫ్ అలీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ మిత్ర మండలి సభ్యులు ఆనంద్, ఆంజనేయులు, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఉన్నారు.



# నర్సాబాయి కుంటకు మంచి రోజులు..!



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** నర్సాబాయి కుంటకు మంచిరోజులు వస్తున్నాయి. 20 ఏళ్లుగా స్థానిక ప్రాంతాల ప్రజలు ఎదురు చూస్తున్న సుందరమైన పార్క్ అభివృద్ధి కానుంది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాల యంలో నర్సాబాయి కుంట దుస్థితి తోపాటు పార్క్ అభివృద్ధి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సిఫారసుతో మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, బస్తీ ఉమ్మడి దేవాలయాల కమిటీలు పెట్టుకున్న ఆర్జీకి ప్రభుత్వం నుంచి స్పందన లభించింది. సిఎమ్ఐ కార్యాలయం నుంచి అందిన ఆదేశాలతో అభివృద్ధికి కావలసిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడానికి అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం స్వయంగా రాజేంద్రనగర ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ జోనల్ కమీషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి, జిహెచ్ఎంసి సూపరిన్‌టెండెంట్ నరేందర్ గౌడ్, బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ ఇ. విష్ణుతో పాటు ఇరిగేషన్ విభాగం ఈ ఈ తో కలసి నర్సారాయి కుంట ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మార్కండేయనగర్, బాబుల్ నగర్, వడ్డెర బస్తీ, సాయిబాబానగర్ బస్తీల నడుమ ఉన్న నర్సా బాయ్ కుంటలో కలుస్తున్న మురుగునీటి వల్ల తీవ్ర ఇబ్బందులు ప్రజలకు ఎదురౌతున్నాయని అధికారులకు చెప్పారు. కుంటలో డ్రైనేజ్ నీరు కలవ కుండా పైప్ లైన్ వ్యవస్థను పూర్తి స్థాయిలో శాశ్వత ప్రతిపాధిక వేయాలని చూసించారు. పరిసరాలలోని 10 బస్తీలు, కాలనీలకు చెందిన సుమారు 60 వేల మంది జనాలకు పార్క్ అభివృద్ధితో ఆహ్లాదకర వాతావరణం అందుబాటులో వస్తుందని, ఆదిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మార్కండేయనగర్ శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయం వెనుక వైపు ఆర్ సిసి రిటర్నింగ్ వాల్ తోపాటు కుంట చుట్టు ప్రహరీ గోడ నిర్మించడానికి ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని కోరారు. అలాగే కుంట చుట్టూరా సిసి లేదా సిమెంట్బ్రిక్ తో కూడిన ట్రాక్ అభివృద్ధి చేయాలని, దాంతో స్థానికులు వాకింగ్ చేసుకోవడానికి అనువుగా మారుతుందని చెప్పారు. అలాగే జిమ్ ఏర్పాటు విషయాన్ని పరిశీలించాలని చెప్పారు. దానికి స్పందించిన జోనల్ కమీషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి గతంలో కుంట కట్టను అభివృద్ధి చేసి, సిసి బెడ్ రోడ్డు నిర్మించామని, అలాగే వరద తరలింపు తూమ్ పూర్తిగా శిలమవ్వంతో కొత్త తూమ్ నిర్మాణం చేసిన విషయాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఆ సమయంలో కొందరు అభివృద్ధిని అడ్డుకుని కోర్టుకు వెళ్లారని, కేసులు పరిష్కరించి అభివృద్ధికి మార్గం సుగమనం చేసినట్లు తెలిపారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలోనే నర్సాబాయి కుంటను ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని, ఆ తరువాత నిర్వాహన బాధ్యతలు ప్రజలు చూసుకోవాలని చెప్పడంతో స్పందించిన ఎమ్మెల్యే మీరు పూర్తి స్థాయిలో నర్సాబాయి కుంటను అభివృద్ధి చేసి ఇవ్వండి నిర్వాహన నిర్వాహన, పరిరక్షణ స్థానికులతో చేపించే బాధ్యత నాది అని హామీఇచ్చారు. దాంతో జోనల్ కమీషనర్ అక్కడే ఉన్న ఎస్ఈ నరేందర్ గౌడ్ కు ప్రణాళికలు సిద్ధం చేయాలని, సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించే విదంగా కసరత్తు చేయాలని ఆదేశించారు. కాగా, నర్సాయి కుంట చుట్టూ ప్రహరీ నిర్మించి గేట్లు ఏర్పాట్లు చేస్తే సుందరమన పార్కుగా సుందరీకరణ చేసే పనులు ప్రారంభించడానికి సిద్దమని జిహెచ్ఎంసి బయోడైవవర్సటీ డిప్యూటీ డైరెక్టర్ ఇ. విష్ణు తెలిపారు. అనంతరం అక్కడి నుంచి టిఎన్జీవోస్ కాలనీ పార్కు వద్దకు అధికారుల బృందంతో కలసి ఎమ్మెల్యే వెళ్లారు. అక్కడి పార్క్ స్థలం చుట్టూరా ప్రహరీ ఉన్న గార్డెనింగ్ లేకపోవడం వల్ల ప్రజలు ఉపయోగించుకోలేక పోతున్న విషయాన్ని ఎమ్మెల్యే జోనల్ కమీషనరు వివరించారూ. ఆ పార్కును కూడా అభివృద్ధి చేయాడానికి కావలసిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టీ ప్రేమ్ దాస్ గౌడ్, మాజీ వార్డు కమిటీ సభ్యుడు సోమ శ్రీనివాస్ గుప్త మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, వీరాంజనేయస్వామి దేవాలయ కమిటీ నవోదయ యూత్ అసోసియేషన్ ల ప్రతినిధులు గద్దె కృష్ణ నేత, పగిడిమర్రి సూర్యనారాయణ నేత, గద్దె యాదగిరి నేత, కోట శ్యామ్ కుమార్ నేత, కర్నాటి శ్రీనివాస్ నేత, కోట పవన్ కుమార్ నేత, బాత్కు విజయ్ కుమార్, గంజి నరేష్ నేత, బానుచందర్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి ధనంజయ్, నా యకులు సరికొండ వెంకటేష్, టి. ప్రేమ్ గౌడ్, బాళు శ్రీనివాస్, కళ్లెం లక్ష్మారెడ్డి, బోనకుర్తి రాము నేత, జగన్, ఉప్పరి హనుమంత్, మదన్ గౌడ్, మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, శ్రీనివాసరెడ్డి, ఒరుగంటి మల్లేష్ గుప్త, బాస శ్రీనివాస్ నేత, గట్టయ్య, ఎల్లప్ప, కిషోర్, సోమ సందీప్ గుప్తా, రాయుడు, ఓం ప్రకాష్, కృష్ణ, శ్రీకాంత్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

